శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## అక్రమార్కుల చేతుల్లో రైల్వే భూమి ఆక్రమణలకు గురవుతోంది !

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరికి వినతి ఇచ్చిన బిజెపి నేతలు



**కావలి, జులై 9 ప్రభాతవార్త** బిట్రగుంట రైల్వే భూమి అక్రమార్కుల చేతుల్లో ఆక్రమణలకు గురవుతుందని బిట్రగుంట రైల్వే అభివృద్ధికి పాటుపడాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరికి కావలి బిజెపి నేతలు వినతి పత్రం అందజేశారు. రాజమండ్రిలో జరిగిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆమెను కలిసి వినతి పత్రం అందజేసి బిట్రగుంట రైల్వే అభివృద్ధిపై మాట్లాడారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధికి గతంలో అనేకమార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేసి నేతలతో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ రైల్వే పరిధిలో అభివృద్ధికి కావాల్సిన అన్ని వసతులు సమృద్ధిగా వున్నాయని తెలిపారు. సువిశాలమైన రైల్వే ప్రాంతం అందుబాటులో వుందని అక్రమార్కులు ఆక్రమణలు చేస్తున్నారని తెలిపారు. బోగోలులో ఫ్లైవోవర్ లేనందున చుట్టు పక్కల ప్రాంతాల వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ఫ్లైవోవర్ ఏర్పాటు చేయాలన్నారు. బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌ను నిలుపుదల చేయాలని కోరారు. కావలి రైల్వే స్టేషన్‌లో పలు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళను నిలుపుదల చేయాలని కోరారు. కావలి బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, బోగోలు మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు యాదవ్, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుసు వెంకటేశ్వర్లు ఆమెను కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు.

## అంగన్‌వాడి కేంద్రాన్ని తనీఖీ చేసిన కలెక్టర్




**వెంకటాచలం జూలై 9 ప్రభాతవార్త** వెంకటాచలంలో వడ్డిపాళెం వద్ద ఉన్న అంగన్‌వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎ ఆనంద్ తనీఖీ చేశార. అంగన్‌వాడి కేంద్రములో ఎంత మంది పిల్లలు ఉన్నారు,ఏవిదంగా చిన్నార్లుకు పౌష్ఠిక హారము అందజేస్తున్నారనే అనే విషయాలు కార్యకర్తల నుంచి అరాతీశారు.పిల్లలకు తయారు చేసిన బోజనంను స్వయంగా రైచిచూచి పరిశీలించారు.విద్యార్ధులు హాజరు పట్టిక మెబైల్ యాప్‌లో వివరాలను తనీఖీ చేశారు.ఎంత బరువు,ఉన్నారో అనే విషయాలు రికార్దులు ద్వారా నమోదు చేయాలని సూచించారు.చిన్న పిల్లలు విషయం ఆశ్రద్ద వస్తే చర్యలు తప్పవుని హెచ్చరించారు.

## నెల్లూరు రీజియన్‌కు కోత్తగా 110 బస్సులు



**రాపూరు,జూలై 9ప్రభాతవార్త** నెల్లూరు ఆర్టీసి రీజియన్‌కు కోత్తగా 110 బస్సులు వస్తున్నట్లు నెల్లూరు ఆర్‌టీసీ రీజనల్ మేనేజర్ విజయరత్నంతెలిపారు.మంగళవారం ఆయన రాపూరు ఆర్టీసి డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన డిపోలోనిఅని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు వున్న వసుతులపై ఆరా తీశారు. అనంతరంఆయన విలేకర్లతో మాట్లాడుతూ త్వరలో రిజిన్‌కు 110 బస్సులు వస్తున్నాయన్నారు.ఇందులో రాపూరు డిపోకుకూడా నూతన బస్సులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రయాణికుల అవసరాలు,రద్దీ దృష్యా పలు మార్గలలోబస్సు సర్వీసులు పెంచడం చేస్తామన్నారు. జిల్లాలో రాపూరు డిపో ఆదాయంలో ముందు వున్నట్లు చెప్పారు.నూతనంగా వచ్చే బస్సులకు ఆదనంగా మరో 14 బస్సులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. రీజన్‌పరిధిలో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. సిబ్బంది సైతం బస్సులలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా వుండాలన్నారు. ఈ సందర్భంగా డిపోలో విది నిర్వహణలోమంచి ప్రతిభ కనపరిచిన డ్రైవర్‌లు,కండక్టర్‌లకు ప్రోత్సహక నగదు బహుమతులు అందించారు. రాపూరు బస్టాండ్‌లోపరిశుబ్రమైన వాతవరణం వుందని డిపో మేనేజర్ అనీల్ కుమార్‌ను ప్రశంచించారు. ప్రతి కార్మికుడు శ్రద్దతోసంస్థ లాబాల బాటలో నడిచేందుకు కృషి చేయాలని కోరారు. ఈయన వెంట డిపో మేనేజర్ అనీల్ కుమార్,సిబ్బంది వున్నారు.

## దుర్గం కొండ అడవుల్లో కొండ చిలువ హల్చల్



**ఉదయగిరి,జులై 9 ప్రభాతవార్త,** ఉదయగిరి అటవీ ప్రాంతంలో ఈ మధ్య కాలంలో అడవి జంతువులు బహిరంగ ప్రజల మధ్యలోనికి రావడం కలకలం రేపు తుంది.చిరుత మేకను వేటాడే తిన్న సంఘటన మరు వక ముందే భారీ కొండచిలువ మేకను తీసుకెళ్లడం దుర్గం ప్రాంతంలోని ప్రజలు భయాందోళనకు గురవు తున్నారు.అడవిలో ఉన్న జంతువులు ప్రజలు నివాస స్థలాల్లోనికి వచ్చి జంతువులను వేటాడడం భయాం దోళనకు గురువుతున్నామని ప్రజల మీదకు వచ్చి ప్రాణాలు తీస్తాది ఏమోనని బిక్కుబిక్కు మంటూ జీవనం సాగిస్తున్నామని వారు తెలిపారు.అటవీ శాఖ అధికారులు సరైన చర్యలు చేపట్టి ప్రజలకు కాపాగాలని వారు కోరారు.ఉదయగిరి దుర్గం కొండపైన ఈ మద్యకాలంలో కొంతమంది జిలెటిన్ స్టిక్స్ వాడి పెద్ద పెద్ద శబ్దాలతో గుప్తనిధుల కోసం గుంతలు తవ్వుతుండడం కూడా అడవి జంతువులు భయపడి ప్రజల్లోకి రావాడానికి ఒక కారణమని స్థానికులు వాపోతున్నారు.ప్రజలను ఏ మార్చటానికి అధికారులు కుక్కల దాడిగి చిత్రీకరించి మభ్యపెడుతున్నారని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకోవడం సబబు కాదని వారి సందర్బంగా కోరారు..

## ఉచిత ఇసుక దోపిడీదారులకు కాదు



**నెల్లూరు జులై 9, ప్రభాతవార్త-వైద్యం :** ఉచిత ఇసుక పాలసీ పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చు కునేందుకు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడని, అయితే ఈ పాలసీ అక్రమంగా ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిం చుకునే దోపిడీ దారుల కోసం కాదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ తెలిపాడు. మంగళవారం నగరంలోని హరనాథపురంలో ఉన్న అబ్దుల్ నివాసంలో అజీజ్ విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలపై ఇసుక భారం పడకూడదనే ఆలోచన బాబు జీవో నంబరు 43ని విడుదల చేశాడన్నాడు. జగన్ వల్ల వేలాదిమంది భవన నిర్మాణ కార్మికులు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నాడు. ఈ ఉచిత పాలసీతో భవన నిర్మాణ కార్మికులు, బడుగు, బలహీన వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలియచేశాడు. ఇసుక అందుబాటులో ఉండడం వల్ల సోషియో ఎకనామిక్ గ్రోత్ పెరిగి కాస్ట్ ఆఫ్ క్యాపెక్స్ తగ్గి, ఇల్లు ఫ్యాక్టరీలు కట్టే వారిపై భారం తగ్గుతుందని వివరించాడు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుకలో రూ. 50వేల కోట్లు అవినీతి జరిగిందని అజీజ్ వెల్లడించాడు. పర్యావరణం దెబ్బ తినకుండా ఇసుక అందిస్తామని అన్నాడు. అక్రమ తవ్వకాల నియంత్రణకు రీచ్‌ల్లో విజిలెన్స్ పర్యవేక్షణ, జిల్లా స్థాయి సాండ్ కమిటి అధికారులు పర్యవేక్షిస్తుంటారని చెప్పాడు. ఇందులో అధికారులు నిస్పక్షపాతంగా వ్యవహరించాలన్నాడు. అక్రమ రవాణాదారులపై అధికారులు ఉక్కుపాదం మోపాలన్నాడు.

## మంత్రి రవీంద్రని కలిసిన రవిచంద్ర



**నెల్లూరు జులై 9, ప్రభాతవార్త-వైద్యం :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర గనులు, భూ గర్భవనరులు, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్రని, మంగళవారం విజయ వాడ లోని మంత్రి నివాసంలో, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మర్యాద పూర్వ కంగా కలిసి, కొల్లుకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అం దచేసి సన్మానించాడు. ఆయనతోపాటు టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గూటూరు మురళీ కన్నబాబు, గిలక నరేంద్ర, బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సమర్ధవంతగా అమలు చేయడమే లక్ష్యం


### జిల్లా కలెక్టర్ ఎ ఆనంద్



**వెంకటాచలం జూలై 9 ప్రభాతవార్త** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్ధవంతగా అమలు చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ ఆనంద్ తెలిపారు.మంగళవారం వెంకటాచలంలో అంగన్‌వాడి,సామజిక ఆరోగ్య కేంద్ర,చెముడుగుంట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్నం బోజనం, సైన్స్ మ్యూజీయంను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం కలెక్టర్ ఆనంద్ మాట్లడుతూ నూతంగా బాధ్యలు చేపట్టిన తరువాత పలు విషయాలు తెలచుకోనేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటించినట్లు తెలిపారు.సామజీక ఆరోగ్య కేంద్రములో ఓపి, క్యాజువాలీటి, ల్యాబ్, ఆపరేషన్ థియటర్,ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు గురించి వైద్యులు ద్వారా వివరాలు తెలుచుకున్నారు.వైద్య సేవలు విషయంలో ఎలువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు మరింత మెరుగైన వైద్య అందించాలని డాక్టర్లుకు కలెక్టర్ సూచించారు. చెముడుగుంట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్ధులకు అందిస్తున్న మధ్యాహ్నంబోజనం కలెక్టర్ రుచి చుశారు.మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్న లేదా అనే విషయాలు విద్యార్ధులు నుంచి అరాతీశారు.రాష్ట్ర ప్రభుత్వ విద్యార్ధులకు అందజేస్తున్న నోట్ పుస్తకాలు కిట్లును పరిశీలించారు.అనంతరం సైన్స్ మ్యూజీ యంను కలెక్టర్ పరిశీలించారు.ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల విద్యార్ధులకు సైన్స్ పట్ల అవగాహన పెం చాలని సూచించారు.జిల్లాలోని ప్రవేట్ విద్యా సంస్దలకు కోంత మొత్తం నగదు నేర్దింశించి మెంబర్ షిప్, ఇవ్వాలని,త ద్వారా విద్యార్ధుల వద్ద ఎటువంటి రుసుము, వసూలు చేయకుండా ఉచితంగా సైన్స్ మ్యూజీయంకు అనుమతించ వచ్చునన్నా రు. విద్యార్దులకు ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానానికి అనుకూలంగా సైన్స్ మ్యూజీయం ఏర్పాటు కావలన్నారు.కలెక్టర్ వెంట ఐటిడిఏ ప్రాజెక్టుహేనా సుజన్,డిసి హెచ్‌ఎస్‌రమేష్‌చ,డిఈవో రామరావు ,మెడికల్ ఆపిసర్ వేదవల్లి, సిడిపివో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు చెప్పిన ఎన్ని అబద్దాలే : మాజీ మంత్రి కాకాణి



**నెల్లూరు రూరల్, జులై 9, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శ్వేతపత్రాల పేరుతో కొత్త గ్రామాలకు తరలింపుతున్నారని విమర్శించారు. మంగళవారం నెల్లూరఉ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. వాస్తవాలు తెలుసుకోకుండా కేవలం తమపై బురదజల్లేందుకే టిడిపి నేతలు పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

ఇకనైనా పాలన పై దృష్టి సారిస్తే మంచిదని హితవు పలికారు. ప్రజలే తగిన గుణ పాఠం చెప్తారని అన్నారు. విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలు చంద్రబాబు నాయుడు, విద్యుత్ వినియోగం ఏ మేరకు వినియోగించారో తెలుసుకోవాలన్నారు. జాతీయ సగటు రేటు సరిపోవాలన్నారు. కాకుండా ప్రజా సంక్షేమం పెద్ద పీట వేయాలన్నారు. చంద్రబాబు నాయుడు మాటకోసారి ఖజానా ఖాళీ ఖజానా ఖాళీ అంటూ ప్రజల్ని మభ్య పెడుతున్నారని విమర్శించారు.

నాడు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పులు, వైసిపి ప్రభుత్వం చేసిన అప్పులను సరిచూసుకోవాలని చెప్పారు. ఊరికే నోరు ఉంది కదా అని విమర్శలు చేస్తూ ప్రజల్లో చులకన భావం తెచ్చుకోవద్దని హితవు పలికారు.

## కలెక్టర్‌ను కలిసిన ఏపీఎస్‌జీజీఓస్ అసోసియేషన్ సభ్యులు



**నెల్లూరు అర్బన్, జులై 9, ప్రభాతవార్త** నూతనంగా బాధ్యతలు చేపట్టిన నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీఎన్‌జీజీఓస్ అసోసియేషన్ శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నెపల్లి పెంచలరావు ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి నాయుడు వెంకట స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఈదూరు కరుణమ్మ, సంయుక్త కార్యదర్శులు ఈదూరు విజయకుమార్, లక్కాకుల పెంచలయ్య, జి. సువర్ణ, జిల్లా మహిళా చైర్ పర్సన్ ఉదయగిరి చిన్నమ్మ, నెల్లూరు తాలుక అధ్యక్షులు చిలక రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లమిట్టలో ఇళ్లపై దాడులు

- రెండు ఆటోలు ధ్వంసం..

పగలకొట్టిన ఫ్రిజ్

- స్వైర విహారం చేసిన హతుని బంధువులు





**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** ఒకవైపు పోలీసులు ఎంతో సంవయనం పాటిస్తున్నా హతుని బంధువులు మాత్రం కర్రలు, రాళ్లతో పలు ఇళ్లపై దాడులు చేసి ఆటోలతో పాటు ఫ్రిజ్‌లు, రేకులు ధ్వంసం చేసిన సంఘటన కోవూరు పంచాయతీ పరిధిలోని రాళ్లమిట్ట ప్రాంతంలో మంగళవారం నెలకొంది. ఈ ప్రాంతంలో మంగళవారం గాంధీ గిరిజన కాలనీకి చెందిన పి.నాగరాజు హత్యకు గురి కావడం విధితమే. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న హతుని బంధువులు, సన్నిహితులు, మిత్రులు హుటాహుటిన గాంధీ గిరిన కాలనీ నుంచి ఆటోలతో రాళ్లమిట్టకు వచ్చారు.ఈ సందర్భంగా తమ సన్నిహితుడు నాగరాజు హత్యకు గురికావడంతో ఈ విషయాన్ని పరిశీలించిన బంధుమిత్రులు, సన్నిహితులు కర్రలు, రాళ్లతో పక్కనే ఉన్న మన్నేపల్లి రామకృష్ణ ఇంటిపైన, సమీపంలో ఉన్న రెండు ఆటోలను పూర్తిగా ధ్వంసం చేశారు. మరో రామకృష్ణ ఇంట్లో ఉన్న ఫ్రిజ్ పగలకొట్టి ఇళ్లపైకి ఎక్కి స్వైర విహారం చేశారు. అప్పటిదాకా శాంతియుతంగా నచ్చజెప్పిన పోలీసులు విధి లేని పరిస్థితిలో తమ లాఠీలకు పని చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆటోలు, ఇళ్లపై ధ్వంసం చేసిన గుర్తించి ముగ్గురు వ్యక్తులను కోవూరు పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ విధమైన దుశ్చర్యలకు పాల్పడడం మంచిది కాదన్నారు. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని, నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

సంఘటనా స్థలంలో డీఎస్పీ రాళ్లమిట్ట ప్రాంతంలో హత్య జరిగిన ప్రాంతాన్ని ఇన్‌చార్జి డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ఉన్న గ్రామస్తులను జరిగిన సంఘటనపై వాకబు చేశారు. అనంతరం ఆస్పత్రిలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించారు. రాళ్లమిట్ట ప్రాంతంలో ఘర్షణ వాతావరణం తలెత్తకుండా ప్రత్యేక పికెట్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ బాబి, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## పందుల వివాదం.. హత్యకు దారి తీసింది

- రాళ్లమిట్టలో సంచలనం కలిగించిన దారుణహత్య



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** పందులు దొంగిలించేందుకు మంగళవారం తెల్లవారుజామున వచ్చిన ముగ్గురు వ్యక్తులు విషయంలో చెలరేగిన వివాదం చివరకు 10.30 గంటలకు హత్యకు దారితీసి ఓ యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన కోవూరు పంచాయతీ పరిధిలోని రాళ్లమిట్ట ప్రాంతంలో నెలకొంది. గాంధీ గిరిజన కాలనీ వారధి సెంటర్ ప్రాంతానికి చెందిన పి. దర్గయ్య, పి. కోటేశ్వరరావు, పి. నాగరాజులు మంగళవారం తెల్లవారుజామున రాళ్లమిట్టలో పందులు దొంగిలించేందుకు స్కూటీలో రావడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతానికి చెందిన రామకృష్ణ, తదితరులు వీరు వచ్చిన స్కూటీ వాహనానికి తాళాలు తీసుకుని ముగ్గరిని పట్టుకోబోగా.. కోటేశ్వరరావు మాత్రం పారిపోయాడు. దర్గయ్య, నాగరాజులు అక్కడే ఉండిపోయారు. జరిగిన ఈ విషయాన్ని రామకృష్ణ, తదితరులు గాంధీ గిరిజన కాలనీలో ఉన్న గ్రామ పెద్ద పెంచలయ్య దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం తాము మంగళవారం కావడంతో పూజలో ఉన్నామని, పూజ అయిపోగానే 10.30 గంటలకు వస్తామని, అప్పుడు మాట్లాడుకుందామని వారిద్దరిని పంపించేయమన్నారు. గ్రామ పెద్ద ఇచ్చిన మాట ప్రకారం వారిరువురిని పంపించేశారు. అయితే మరలా ఆ ముగ్గురు తిరిగి 10 గంటల ప్రాంతంలో రాళ్లమిట్టకు వచ్చారు. ఈ సందర్భంగా తాము వచ్చిన స్కూటీని, స్కూటీలో ఉన్న సెల్ ఫోన్ ఇవ్వాలని కోటేశ్వరరావు , దర్గయ్యలు.. రామకృష్ణతో వాదోపవాదాలు వేసుకున్నారు. ఈ సమయంలో తెచ్చుకున్న కత్తితో దర్గయ్య స్వైర విహారం చేశాడు. ఒకవైపు నాగరాజు మనం వచ్చింది సెల్‌ఫోన్ , బండి కోసం ఘర్షణలు వద్దని నచ్చజెప్పబోయాడు. ఈ సమయంలో ఎం. రామకృష్ణ, మరో రామకృష్ణపై కోటేశ్వరరావు కత్తి తీసుకుని దాడి చేశాడు. ఈ సందర్భంగా వారిరువురికి కాలు , పొట్టపై తీవ్రగాయాలు కావడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో నాగరాజు సమస్యను తీవ్రతరం చేయడద్దని వారిస్తున్నా.. తన దగ్గర నుంచి కత్తితో నాగరాజుపై దాడి చేసి దర్గయ్య , కోటేశ్వరరావులు అక్కడి నుంచి పారిపోయారు. రామకృష్ణలు ఇరువురు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికవ వెళ్లారు. విషయం తెలుసుకున్న కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని చుట్టుపక్కల వారితో జరిగిన హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నుడా అనుమతి లేని లేఅవుట్లలో హద్దు రాళ్ళు తొలగింపు

**బిట్రగుంట, జులై 9 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలు మండల పరిషత్ కార్యాలయ దక్షిణ వైపు వున్న 4 ఎకరాల 99 సెంట్లలో నుడా అనుమతులు లేని చోట్ల హద్దు రాళ్లను నుడా అధికారుల ఆదేశాల మేరకు తొలగించినట్లు మండల ఇవోపిఆర్‌డి శ్రీదేవి తెలిపారు. ఈ లేఅవుట్లు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కుమారుడు సాకేత్‌రెడ్డి, మురళిధర్‌రెడ్డివిగా గుర్తించినట్లు ఆమె పేర్కొన్నారు. ఇటీవల అనుమతులు లేని లేఅవుట్‌లో కోవూరుపల్లి ఇరిగేషన్ చెరువుని ఆక్రమించుకున్న చోట కూడా ఆక్రమణలు తొలగించామని తెలిపారు. నుడా అనుమతులతో పాటు పంచాయతీ అప్రూవల్ కూడా లేఅవుట్లకు తప్పనిసరి అని అనుమతులు లేని వాటిపై చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## తిప్పకు పోయే రోడ్డులో కంప కర్ర చెట్లను తొలగించండి



**బిట్రగుంట, జులై 9 ప్రభాతవార్త** బోగోలు నుండి కప్పరాళ్ళతిప్పకు వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపుల వుండే కంప కర్రచెట్లను తొలగించాలని ప్రయాణికులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. దట్టంగా చెట్లు పెరగడం వల్ల ఎదురు వాహనాలు కనపడక పోవడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు స్పం దించాల్సి వుంది.

## బోగోలులో షాపుల్లో చోరీ యత్నం

**బిట్రగుంట, జులై 9 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో సోమవారం రాత్రి స్వీట్ స్టాల్, మొబైల్ షాపు, టీ షాపు షట్టర్లు పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు దుకాణాదారులు తెలిపారు. ఇందులో స్వీట్ స్టాల్‌లో కొంత నగదు చోరీకి గురైనట్లు తెలుస్తుంది. దుకాణాలలో చోరీలు జరగకుండా పోలీసులు నిఘా పెట్టాలని వ్యాపార సంఘాల ప్రతినిధులు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బోగోలు పంచాయతీ కార్యాలయంలో సియం, డిప్యూటీ సియం చిత్రపటాలు ఏర్పాటు




**బిట్రగుంట, జులై 9 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం మాజీ ఎం పిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చిత్రపటాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత గనిపినేని నాగరాజుతో పాటు పలువురు నేతలు, ఎన్టీఆర్ అభిమాన సంఘాల నేతలు, బిజెపి మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



కావలి రూరల్, జులై 9 ప్రభాతవార్త ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లీగల్ ఎయిడెడ్ మెంబర్, న్యాయవాది ఐ.సాయిప్రసాద్ తెలిపారు. కావలి సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ ఆదేశాల మేరకు మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని పలు కూడళ్లలో, కళాశాలల వద్ద న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించి వాహనదారులకు ప్రమాదాలపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.సాయిప్రసాద్ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణరక్షణ, ప్రమాదాలు జరిగినప్పుడు తలకు గాయాలు కాకుండా రక్షించుకోవచ్చునని తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానాలు కూడా విధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆర్.సాయికృష్ణ, కె.చంద్రశేఖర్‌రెడ్డి, లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, విట్స్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఆనం జన్మదిన వేడుకలు

**మర్రిపాడు, జులై9, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మర్రిపాడులో ఘనంగా నిర్వహిస్తారని మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు తెలిపారు. మండల పార్టీ ఆధ్వర్యంలో మర్రిపాడులోని అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్‌చేసే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆనం అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

## దగదర్తి పిహెచ్‌సిలో గర్బవతులకు వైద్య పరీక్షలు



దగదర్తి, జులై 9 ప్రభాతవార్త మండల కేంద్రమైన దగ దర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డా క్టర్ అఖిల గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బిపి,రక్త పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మం దులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ అఖిల మాట్లా డుతూ గర్బవతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. పౌష్టి కాహారం తీసుకొని ఆరోగ్యవంతులుగా వుండాలన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాల న్నారు. డాక్టర్ల సలహాలు పాటించాలన్నారు. ఆశావర్కర్లు నెలకు ఒక్కసారైనా గర్బవతులను పరీక్షలకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గర్బవతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, నగదు పంపిణీ



**మర్రిపాడు, జులై9, ప్రభాతవార్త :** మండలంలోని కదిరినాయుడుపల్లి కాంప్లెక్స్ పరిధిలోని పది పాఠశాలల విద్యార్థులకు 1నుండి 5వ తరగతి చదివే విద్యార్థులకు గంగిరామ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ప్రవాస భారతీయుడు గంగిరెడ్డి ఓబులురెడ్డి , శ్రీనివాసులురెడ్డి, కేశవరెడ్డిల ధాత ృత్వతంతో ట్రస్ట్ చైర్మెన్ బంకా శ్రీధ ర్‌రెడ్డి కదిరి నాయుడుపల్లి జిల్లా పరిత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంత ‍రం కదిరినాయుడుపల్లి ఉన్నతపాఠశాలలో 2023-24 సంవత్సరంలో 10వ తరగతిలో మొదటి 3స్థానాలు సాధించిన సుస్వంత్, సుధ, గోవర్ధన్‌లకు 20వేలు, 15వేలు, 10వేలు రూపాయల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ విద్యార్థులకు రాబోయే విద్యాసంవత్సరంలో కూడా ఇతే మొత్తంలో నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఈసందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రామిరెడ్డి సోదరులు విద్యద్వారానే ఉన్నత శిఖరాలకు ఎదిగారని, వారు అమెరికాలో ఉంటూ ఎప్పుడూ ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు గురించే ఆలోచిస్తుంటారని, తమలాగే తమప్రాంతంలోని విద్యార్థులందరూ బాగా చదువుకొని గొప్పస్థాయికి ఎదగాలనే సదుద్దేశంతో గత 25సంవత్సరాల నుండి పడమటినాయుడుపల్లి, చుంచులూరుపంచాయతీల్లోని విద్యార్థు లకు అనేక రకాలు గా సహాయ సహకారాలు అందిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో ఉన్నతపాఠశాల ప్రధా నోపాధ్యాయులు రవి, ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాసులు, ఎ.శ్రీనివాసులు, వెంకటరమణయ్య, సుబ్బారెడ్డి, శివయ్య, విజయారెడ్డి, రత్నయ్య, విజయభాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, సుబ్బయ్య, వెంగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విధులలో మాల్యాద్రి సేవలు అమోఘం



జలదంకి, జులై9, ప్రభాతవార్తః విధులలో అంకితభావం, వినియోగ దారుల సేవలో తరించడం మాల్యాద్రి అలవరచుకున్న గొప్ప లక్షణమని ట్రాన్స్‌కో ఎఇ కృష్ణకిషోర్ కొనియాడారు. జలదంకి మండలం గోపన్నపాళెం ఎఎల్‌ఎంగా పనిచేస్తూ లైన్‌మెన్‌గ పదోన్నతి పొంది ముదివర్తి బదిలీ అయిన కొమరిగిరి మాల్యాద్రిని స్థానిక విద్యుత్ ఉపకేంద్రం ఆవరణలో మంగళవారం ఎఇ కృష్ణకిషోర్, సిబ్బంది ఘనంగ సన్మానించారు . ఈ సందర్బంగ బొకేలు అందజేసి సుభాక్షాంక్షలు తెలియజేశారు. వెళ్ళిన చోటకూడ తన సహజదోరణిలో విధుల లో ఇమిడి మంచిపేరు తెచ్చుకోవాలని ఆక్షాంక్షించారు. ఎఇ మాట్లాడుతు గోపన్నపాళెంలో విద్యుత్ సరఫ రాలో సమస్యలు తలెత్తన సందర్బంలో మాల్యాద్రి తక్షణం స్పందించి పరిష్కరించేవాడని అన్నారు. ఎంతటి వర్షమైన, ఎండైన వెరువక సకాలంలో పరిష్కరించడం ఆయన నేర్చుకున్న విద్యని శ్లాఘించారు. భవిషత్‌లో ఇలాగే మసలుకుంటు మరెన్నో పదోన్నతలు పొంది మంచి స్థితికి రావాలన్నారు.. ఈకార్యక్రమంలో ఎల్ఐ పి జనార్ధన్ ఎల్‌ఎమ్ శరత్, హనుమకొండపాళెం ఎల్‌ఎమ్ కలగయ్య, ఇతర కలగయ్య, సిబ్బందితోపాటు షిఫ్ట్ ఆపరేటర్‌లు అయ్యప్ప, శివ, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేలు కాకర్ల, కావ్య రాక





**జలదంకి, జులై9, ప్రభాతవార్తః** ఉదయగిరి ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డిలు నేడు జలదంకికి రానున్నట్లు తెలుగుదేశం మండల అధ్యక్షుడు పులిగుంట మధు మోహన్‌రెడ్డి తెలియజేశాడు. గ్రామంలో నూతనంగ నిర్మించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ భవనాన్ని వారు ప్రారంభిస్తారని, సాయంత్రం చేపట్టే పైకార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభి మానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని మధుమోహన్‌రెడ్డి కోరారు. కాగ సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అనంతరం ఎమ్మెల్యేలు తొలిసారిగా జలదంకికి రానుండడంపై అందరు అమితానందం కనపరచి ఆశక్తిగ ఎదురుచూడడం విశేషం.

## క్షేమంగా వెళ్ళి రండి



**నెల్లూరు జులై 9, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రాలో ఎన్డీయే కూటమి విజయం సాధించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి కనగాల మధు నాయకత్వంలో చేపట్టిన గుంటూరు టూ తిరుమల కాలినడకన యాత్ర నెల్లూరుకి మంగళవారం చేరుకుంది. పాదయాత్రలో పాల్గొన్న నాయకులు నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న టీడీపీ నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో వచ్చి, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుమలకు పాదయాత్ర చేపట్టిన నాయకులు, కార్యకర్తలకు తిరుమలకి వెళ్ళి ఆ దేవదేవుని దర్శించుకుని క్షేమంగా వెళ్ళి రండంటూ, వర్షాలు పడుతున్న కారణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆమెకి వారు పూలబొక్కేని అందచేసి అభినందనలు తెలియచేశారు.

## భవిత పాఠశాల విద్యార్థుల మధ్య నాగమణి జన్మదిన వేడుకలు



**కావలి రూరల్, జులై 9 ప్రభాతవార్త** కావలి తుమ్మలపెంట రోడ్డులోని భవిత పాఠశాలలోని దివ్యాంగ విద్యార్థుల మధ్య సక్షం కావలి పట్టణ కన్వీనర్, దివ్యాంగురాలు పడకండ్ల నాగమణి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. అనంతరం కావలి పట్టణంలోని దివ్యాంగులందరికి సహాయ సహకారాలు అంద జేస్తూ అందరికి చేదోడు వాదోడుగా వుండే నాగ మణి జన్మదినం సందర్బంగా పాఠశాలలోని విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. నాగమణికి పుట్టిన రోజు సందర్బంగా బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్బంగా హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా మాట్లాడుతూ దివ్యాంగురాలు నాగమణి దివ్యాంగ విద్యార్థుల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. దివ్యాంగులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు చేతనైన సాయం అందించాలని కోరారు. భవిత పాఠశాలకు అవసరమైన సామాగ్రిని దాతలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా దాతలు ముందుకొచ్చి దివ్యాంగ విద్యార్థులను ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మనాన ఫౌండేషన్ అధ్యక్షులు మంగళగిరి వేణుగోపాల్, భవిత పాఠశాల ఉపాధ్యాయులు మమత, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు పంచాయతీ కాలువలో ఉన్న ఆక్రమణలు తొలగింపు



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మలదిబ్బ ప్రాంతంలో ఉన్న పంచాయతీ కాలువను ఆ ప్రాంతానికి చెందిన ఓ టీడీపీ నేత ఆక్రమించి కొట్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టాడు. దీనికి సంబంధించి జూన్ 22న పంచాయతీ స్థలం కబ్జా అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎట్టకేలకు పంచాయతీ అధికారులు స్పందించారు. ఈ మేరకు జిల్లా అధికారుల ఆదేశాలతో జేసీబీతో పాటు రెవెన్యూ , పోలీస్ సహకారంతో పంచాయతీ కాలువలో కట్టిన ఆక్రమణలను పూర్తిగా తొలగించివేశారు.

## నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలి




**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సంబంధిత ఏజెన్సీలు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అమలు చేయాలని ఎంఈవో వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని ఎన్‌టీవీడీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా మధ్యాహ్న పథకం అందించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా దృష్టి పెట్టాల న్నారు. పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మలదిబ్బ ప్రాంతంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గర్భవతులు, బాలింతలకు సికెల్ సెల్ అనీమియాపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోకపోతే రక్తహీనత ఏర్పడి కాన్పు కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో లభించే ఆకుకూరలు, గుడ్లు, పాలు సమపాళ్లలో తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని కూడా తీసుకోవాలన్నారు. అనంతరం గర్భవతులు, బాలింతలకు సికెల్ సెల్ అనీమియా స్క్రీనింగ్ టెస్ట్‌లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ్యా, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## వ్యక్తిగత మరుగుదొడ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలి



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** అన్ని గ్రామాల్లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లకు సంబంధించిన సర్వేను సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పారదర్శకంగా చేపట్టేలా దృష్టి పెట్టాలని డీపీవో సుస్మితారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె సచివాలయ కార్యదర్శులు, ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రజలు చెల్లించాల్సిన పన్నులు సకాలంలో వసూలు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పీఎం విశ్వకర్మకు సంబంధించి లబ్ధిదారులను ఆన్‌లైన్ చేసే నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుత సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పీఆర్-1 యాప్‌లో పంచాయతీకి సంబంధించిన ఆస్తులను పారదర్శకంగా నమోదు చేసేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిదంగా జాతీయ అవార్డు ఎంపికకు గానూ సంబంధించి గ్రామ పంచాయతీలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## నాణ్యమైన పచ్చగడ్డిలో పోషక విలువలు అధికం



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** పాడి రైతులు తమ ప్రధాన ఆదాయ వనరులను పెంపొందించేందుకు పశువులకు ప్రధాన ఆధారం నాణ్యమైన పచ్చగడ్డిని అందించడం వలన అందులో ఉన్న పోషక విలువలతో పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచుకోవచ్చని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో పశుగ్రామ వారోత్సవాల సందర్భంగా పాడి రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పచ్చగడ్డి మేతలో ఏకవార్షికాలు, బహు వార్షికాలు అనే రెండు రకాలు ఉంటాయన్నారు. వీటితో పాటు గడ్డిజాతి , కాయ జాతి ధాన్యం జాతి రకాలు కూడా పశుగ్రాసంలో ఉంటాయన్నారు. వీటితో పాటు జొన్న, మొక్కజొన్న, సజ్జ, పిల్లిపెసర, అలసందులు ముఖ్యమైనవని, వీటిని పాడి పశువులకు మేతగా ఇస్తే పాల ఉత్పత్తి ఘననీయంగా పెరగడమే కాకుండా పశువు ఆరోగ్యంగా ఉండి సరైన కాలువలో యదకు వచ్చి సూడి కడతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మేలుజాతి పశుగ్రాసాన్ని పశువులకు అందించేలా పాడి రైతులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సజ్జాద్, రైతులతో పాటు పశు సహాయకులు కూడా ఉన్నారు.

## పేదలకు కష్టం వస్తే జనసేన పార్టీ అండగా ఉంటుంది



**సంగం జులై 9 ప్రభాతవార్త :** జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకర్గం ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీదర్, చదలవాడ హరిష్‌కుమార్ (ఎన్ఆర్ఐ) చేతుల మీదుగా జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకర్గం ఉపాధ్యాక్షులు, ఆత్మకూరు నియోజకర్గం చిరంజీవి యువత అద్యక్షులు దాడి భాను కిరణ్ ఆద్వర్యంలో చదలవాడ హరిష్‌కుమార్ (ఎన్ఆర్ఐ), సంగం మండలం జనసేన పార్టీ నాయకులు తోకల శ్రీదర్ సహకారంతో మండలంలోని దువ్వూరు, మర్రిపాడు, రెండు గ్రామాలలోని నిరుపేట కుటుంబాలైన నక్కారమణమ్మ, కందికట్టు రాజా, శీనమ్మ, గరికపాటి రమణమ్మ, భీమతాటి వెంకయ్య, శేషమ్మ, నాలుగు నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను జనసేన పార్టీ తరపున జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు వీరమహిళలతో కలిసి నెలకు సరిపడా ఇవ్వడం జరిగింది. రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయనున్నట్లు తెలిపారు. పేదలకు అండగా జనసేన పార్టీ ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో సంగం మండలం జనసేన పార్టీ ఉపాద్యక్షులు చల్లా రవిచంద్ర, చిరంజీవియువత అత్తిపాటి కృష్ణమోహన్, జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకర్గం ఉపాధ్యాక్షులు శ్రీనివాస్ భరత్, రూరల్ ఇంచార్జి పత్తిపాటి ప్రవీణ్, టౌన్ నాయకులు మాదవ్, జనసేన పార్టీ నియెజకర్గం సీనియర్‌నాయకులు ప్రసాద్, సంగం మండల జనసేన పార్టీనాయకులు ఘంటసాల తిరుమలేష్, ఆత్మకూరు రూరల్ పవన్ కళ్యాన్ ప్యాన్స్ అద్యక్షులు పవన్, ఆత్మకూరు రూరల్ జనసేన నాయకులు ప్రసాద్, ఆత్మకూరు జనసేన టౌన్ నాయకులు మధు కిరణ్, వంశీ, వెంకటేష్, సంఘం మండలం జనసేన నాయకులు నెల్లూరు వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ సంగం మండలం సోషల్ మీడియా అద్యక్షులు అవినాష్, దువ్వూరు జనసేన పార్టీనాయకులు వినయ్, సంగం మండలం చెర్లోవంగల్లు జనసైనికులు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గోన్నారు.

## ఎమ్మార్పీఎస్ తరపున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసిన రావినూతల ఏసుబాబు

**ఉలవపాడు, జులై 9, ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాల సందర్భంగా ఎమ్మార్పీఎస్ పుట్టిన పురిటి గడ్డ ఈదుముడిలో జన జాతరను ఘనంగా నిర్వహించినందుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగకు ఉలవపాడు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రావినూతల ఏసుబాబు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉలవపాడు మండలంలో ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి



**ఉలవపాడు, జులై 9, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలో ఉపాధి పనులు వెంటనే ప్రారంభించి వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం సీఐటీయు ఉలవపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఉలవపాడు ఎంపీడీఓ ఆఫీసులోనే ఏవో బి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి జాన్ మాట్లాడుతూ ఎన్నికల అనంతరం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు ఆగియాయని, దీని వలన వ్యవసాయ కూలీలు పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలానే గతంలో పని చేసిన 4 వారాల కూలీల బిల్లులు నేటికి రాలేదని పేర్కొన్నారు. పని చేసిన డబ్బులు రాక, అని పెట్టక నానా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలని, ఫీల్డ్ అసిస్టెంట్‌లో లేని చోట నియమించి వెంటనే ఉపాధి పనులను ప్రారంభించి కూలీలను ఆదుకోవాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జీవీబీ కుమార్, సీఐటీయు ఉలవపాడు మండల నాయకులు ఎస్‌డి జహీర్, డి.కోటేశ్వరరావు, ఎస్‌కే వహీద్ తదితరులు ఉన్నారు.

## వింజమూరులో ఎబివిపి 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**వింజమూరు, జులై9, ప్రభాతవార్త :** అఖిలభారత విద్యార్థిపరిషత్ 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వింజమూరులో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్‌సెంటర్‌లో వింజమూరు మండల ఎబివిపి శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి బంగ్లాసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కన్వీనర్ రాహుల్, ప్రధాన కార్యదర్శి మధుసూధన్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎబివిపి నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడుతుందని , విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వింజమూరు మండల ఎబివిపిబాగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 12 వ తేది సాధారణ సర్వసభ్య సమావేశం

**చేజర్ల జులై 9 ప్రభాతవార్త :** మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ కార్యాలయంలో ఈనెల 13 వ తేది మధ్యహ్నం 3 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపిడిఒ విజయలలితా తెలిపారు. 13 వ సాధారణ సమావేశంలో అజెండాలో వ్యవసాయం ,వైద్య ఆరోగ్యం, పారిశుద్ధ్యం, రోడ్లు పలు అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిదులు ,మండల అధికారులు హాజరు కావాలని కోరారు.

## మెట్ట నరేష్‌పై దాడి...గాయాలు

**కావలి, జులై 9 ప్రభాతవార్త :** కావలి గాయత్రినగర్‌కు చెందిన మెట్ట నరేష్‌పై వంశీ, అఖిల్‌లు దాడి చేయడంతో గాయాలపాలయ్యాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కావలి వన్‌టౌన్ ఎస్ఐ జమాల్ కేసు నమోదు చేసి వివరాలు వెల్లడించారు. కావలి పట్టణ టివి టవర్ వద్ద మనోహర్‌తో మెట్ట నరేష్ మాట్లాడుతుండగా వంశీ, అఖిల్‌లు మనోహర్‌తో నువ్వు మాట్లాడేది ఏమిటని గొడవ పడ్డారు. అఖిల్ బాటిల్ తీసుకొని మెట్ట నరేష్ తల మీద కొట్టడంతో రక్త గాయమైంది. అనంతరం వంశీ, అఖిల్‌లు నరేష్‌ను చేతులు, కాళ్లతో కొట్టారు. ఈ విషయం నరేష్ తండ్రికి తెలియజేయడంతో నరేష్‌ను కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జమాల్ తెలిపారు.

## వేపినాపి పిహెచ్‌సిలో గర్భవతులకు వైద్య పరిక్షలు

**వేపినాపి(రాపూరు), జులై9ప్రభాతవార్త :** మండలంలోని వేపినాపి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం (ప్రధానమంత్రి సురక్షిత మతృత్వ అభియాన్) కింద గర్భవతులకు వైద్యపరిక్షలను నిర్వహించారు. ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రమీలా రాజకుమారిమండలంలోని 62 మంది గర్భవతుకలు వైద్యపరిక్షలను నిర్వహించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారంతదితర విషయాలను వారికి వివరించి మందులు పంపిణీ చేశారు. రక్తహీనత వున్న వారికి రక్త పరిక్షలు నిర్వహించిఐరన్ సుక్రోస్ ఇంజక్షన్‌లు ఇవ్వడం జరిగింది. స్కానింగ్ అవసరమైన వారిని రాపూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికిపంపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లింగమూర్తి, పలువురు ఆరోగ్య కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, ఆశాలువున్నారు.

## తిరుమలకి క్షేమంగా చేరుకోండి

**నెల్లూరు జులై 9, ప్రభాతవార్త-వైద్యం :** టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ఆంధ్రాలో అధికారం చేపట్టాలని తెలుగుయువత అధికార ప్రతినిధి కనగాల మధు నాయకత్వంలో చేపట్టిన గుంటూరు టూ తిరుమల కాలినడక యాత్ర మంగళవారం నెల్లూరు చేరుకుంది. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే తిరుమలకి జాగ్రత్తగా చేరుకోవాలని ఆయన ఆకాంక్షించాడు.



### గ్రామ పంచాయతీ కార్యాలయం, సైదాపురం

**టెండరు ప్రకటన** తేది: 09-04-2024

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సైదాపురం మండలం, సైదాపురం గ్రామ పంచాయతీ నందు 6 మంది స్వీపర్లు, ట్రాక్టరు డ్రైవరు ఒకరు, ఎలక్ట్రీషియన్ ఒకరు, 5 మంది PWS స్కీము ఆపరేటర్లు కలిపి మొత్తం 13 మందిని సప్లయి చేసి సేవలు అందించుటకు గాను కాంట్రాక్టుకు టెండరు దాఖలు చేసుకొనవలసినదిగా కోరడమైనది. అనగా 01-04-2024 నుండి 31-03-2025 వరకు ఒక సంవత్సర కాలము పని చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారి వద్ద 15-07-2024 తేది ఉదయం 11 గం ॥లకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆసక్తి గల వారు టెండరు దాఖలు చేసుకొనవలసినదిగా కోరడమైనది. అదే రోజు మధ్యాహ్నం 3.00 గం॥లకు టెండరు దారుని సమక్షంలో టెండరు కవర్లు తెరవబడునని తెలియజేయడమైనది.

**గమనిక:** టెండరుదారుడు రూ.1000/- డిపాజిట్ చెల్లించి దరఖాస్తు చేసుకొనవలెను.

ఇట్లు : ఇ.శశిఇంద్రాణి, పంచాయతీ కార్యదర్శి
సైదాపురం గ్రామ పంచాయతీ, సైదాపురం (మం), శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

## వ్యర్థాలనుండి సందప సృష్టించేందుకు చర్యలు



**నెల్లూరు, జులై9 ప్రభాతవార్త-విద్య :** తమ పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పేర్కొన్న విధంగా వ్యర్థాలను రీ సైకిలింగ్ చేయటం ద్వారా సంపదగా మార్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. డంప్‌యార్ ్డల పరిశీలనలో భాగంగా ఆయన మంగళవారం అల్లీపురంలోని డంపింగ్‌యార్డ్, దొంతాలిలోని 20 ఎకరాల డంపింగ్ యార్ ్డ లను పరిశీలించి, కార్మికులతో మాట్లాడి వివరాలుతెలసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ అధ్యక్షుని ఆదేశాల మేరకు డంపింగ్ యార్డ్‌లను పరిశీలించటం జరిగిందన్నారు. చెత్తను సేకరించి , రీసైకిలింగ్ చేస్తూ పర్యావరణానికి మేలు చేసే కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకుని వారి పనులు చేసుకోవాలని సూచించారు. అలాగే చెత్తను రీ సైకిలింగ్ చేయటం ద్వారా నిరుద్యోగులకు మంచి ఉపాది అవకాశాలు లబిస్తాయన్నారు. చెత్త శుద్దీకరణ ప్లాంట్స్ ఏర్పాటు, చెత్తనుండి ఎరువుల తయారీ తదితర వాటని పరిశీలించాలని కోరారు. సిపిసిబి నిబంధలనున పాటిస్తూ సహయ వాతావరణంలోకి లేదా భూమిలోని పోరుకుపోయిన చెత్తను రీ సైకిలింగ్ చేయటానికి ప్లాంట్ ఏర్పాటుచేయ్యాల్సిన అవసరం ఉందని, ఈ అంశంపై మంత్రి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డిలతో చర్చింది ఏర్పాటుచేసేందుకు కృసిచేస్తామన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జాతీయ ఉపాది హామీ నిధులతో చాటా చోట్ల వ్యర్థాలను రీసెకిలింగ్ చేసే కార్యక్రమాలు చేపట్టారని, వైకాపా అధికారంలోకి వచిన వెంటనే ఈ కార్యక్రమాలు మూలన పడ్డాయన్నారు. వీటిని అన్నింటిని పునరుద్దించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి 2019-20 లెక్కల ప్రకారం దేశంలో రోజుకు 1.5 లక్షల టన్నుల మున్సిపల్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని, వాటిలో 47శాతం మేర రీ సైకిలింగ్ గావించబడుతున్నాయని, 27శాతం పూర్తిగా వ్యర్థంగా మిగిలి పోతుందన్నారు. ప్రధాని మోదీ ఆశయ సాధనలో భాగంగా దేశాన్ని చెత్త రహిత దేశంగా తీర్థ దిద్దేందుకు అందరూ కృషిచేయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే మట్టి నమూనాల సేకరణ




**కొడవలూరు జులై 9 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వము పాఠశాలలో భూసార ఆరోగ్య పథకం క్రింద కొడవలూరు మండలం, చంద్రశేఖరపురంలోని ఏకలవ్య మోడల్ రెసిడేన్షియల్ స్కూల్ నందు మంగళవారం విద్యార్థులచే మట్టి నమూనాల సేకరణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయాదికారిని లక్ష్మీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమె విద్యార్థులకు క్షేత్రస్థాయిలో మట్టి నమూనాల సేకరణపై ఆత్మ పథకము ద్వారా శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా అమె విద్యార్థులకు మట్టి సేకరణ విధానం, ఆవశ్యకతను తెలయజేయటం జరిగింది. అంతేకాక మట్టి నమూనాలను పొటంలో సేకరించేక విధానము మరియు విద్యార్థుల ద్వారా సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కర్యక్రమంలో ఎఇవో అనుష, ఉపాధ్యాయులు: ధీరజ్, టాకిర్, విద్యర్థులు పాల్గోన్నారు.

## పంచాయతీలో ఎలాంటి అవకతవకలకు తావు లేదు



**అనంతసాగరం, జులై9, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ పాలనలో ఎలాంటి అవకతవకలకు తావులేదని, జరగవని గ్రామ సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పంచాయతీపాలనలో ఉపసర్పంచ్ మహబూబ్‌బాషా మాట వినలేదని , పంచాయతీ కార్యదర్శి, గ్రామపెద్దలపై అసత్య ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. సోమశిల గ్రామ పంచాయతీ 2021 ఎన్నికల్లో ఎస్టీ రిజర్వేషన్లు కేటాయించారని గ్రామ సర్పంచ్‌గా స్వంతత్ర అభ్యర్థిగా పోటీచేశానన్నారు. పార్టీలకు అతీతంగా నన్ను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని నేను ఏ పార్టీకి సంబంధించిన వ్యక్తిని కాదని, గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల్లో గత ప్రభుత్వం సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేశామన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం అధికారంలోకి రావడంతో గ్రామాభివృద్ధికికోసం గ్రామ పెద్దలు , మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్‌కుమార్ దగ్గరకు వెళ్ళి నాకు సహాయ సహకారాలు అందించాలని కోరామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తామని విజయకుమార్ తెలిపారన్నారు. ఇటీవల పత్రికల్లో ఉపసర్పంచ్ మహబూబ్‌బాషా పంచాయతీలో అవకతవకలు జరిగాయని ప్రచారం చేస్తున్నారని అది అవాస్తవమన్నారు. పంచాయతీలో చేపట్టిన పనులకు వరుస పద్ధతిలో ఎం బుక్‌రికార్డు నమోదు చేసిన బిల్లులు చెల్లించడంలో సర్పంచ్‌కు సహాయ సహకారాలు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు ఉప్పల విజయ్‌కుమార్‌లు అందించారని ఆయన వివరించారు.

## 139 సంవత్సరాల చర్చి వేడుకల్లో పాల్గొనండి



**ఉదయగిరి ,జులై9ప్రభాతవార్త :** బర్డిడ్ మోమేరియల్ సెంటినరి బాప్టిస్ట చర్చి నేటికీ 139 సంవత్సరాలు అయ్యింది. ఆంగ్రేయులు వచ్చి ఉదయగిరి ప్రాంతంలో మొదటిగా హాస్పిటల్ తరువాత స్కూల్ తర్వాత చర్చిని నిర్మించడం జరిగినది. అప్పటి నుండి నేటి వరకు ఆ చిర్చలో ఇప్పటికీ ప్రార్థనలు జరుగుతున్నాయి. అంతేకాకుండా ఒక హాస్పిటల్ ను నిర్మించడం అదే విధంగా ఒక స్కూల్ ని నిర్మించడం అదే విధంగా స్కూల్లో చదువుకున్న విద్యార్థులకు వసతి అవసరమని హాస్టల్ ను బాలురుకు మరియు బాలికలకు నిర్మించడం జరిగినది. వీరందరికీ వైద్యం కావాలని ఒక హాస్పిటల్లో 100 సంవత్సరములు క్రితమే నిర్మించడం జరిగినది. నేటికి వాటి యొక్క జ్ఞాపకాలు ఉన్నాయి. అదే విధంగా ఆంగ్లేయులు తాసిల్దార్ కార్యాలయం, జైలు, పోలీసు స్టేషన్ నిర్మించడం కూడా జరిగింది. ఆ రోజుల్లోనే ఉదయగిరి ప్రాంతీయులు ఆహారం లేక అల్లాడుతున్న రోజుల్లో పనికి ఆహార పథకం ఏర్పాటు చేసి ప్రతి వ్యక్తి కష్టపడాలని నిర్ణయించుకుని అందరికీ ఉచితంగా గోధమలు పాలపిండి ఆరోగ్యానికి సంబంధించిన పండ్లు

ఆకుక ఊరలు అందించారు..ఏబిఎం స్కూల్లో చదువుకున్న వ్యక్తులు అందరూ ఎన్నో ఉన్నతల పదవులు సంపాదించుకున్నారు. కనుక ఆంగ్లయేలు నిర్మించిన నిర్మాణాలో ఒకటైన ఆలయంలో కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొనాలని సంఘ పెద్దలు తెలియజేశారు..

## సరిపడా సిబ్బందిని నియమించండి

**నెల్లూరు జులై 9, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకర్గ పరిధి లోని సబ్‌స్టేషన్‌లో సరిపడా సిబ్బందిని నియమించాలని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ టీడీపీ నాయ కు డు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కోరారు. మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో విద్యుత్‌శాఖ ఎస్ఈ వి విజ యన్‌కి గిరిధర్‌రెడ్డి వినతిపత్రాన్ని అందచేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్‌లో పలు సబ్‌స్టే షన్లలో అసిస్టెంట్ లైన్‌మెన్‌లు, జూనియర్ లైన్‌మెన్‌లు కొరత ఎక్కువగా ఉందని, దీంతో గ్రామాల్లో విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కారం కావడం లేదన్నాడు. దీంతో గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారన్నాడు. త్వరగా తగు సిబ్బందిని నియమించాలన్నాడు. ఈ కార్యక్రమంలో ములుముడి సర్పంచ్ కుండా కరుణాకర్, మండల కోఆప్షన్ మెంబర్ మొహిద్దీన్, అరవ శ్రీను, అట్ల నరసయ్య, సోడం భాస్కర్, అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## కాకర్ల గెలుపు -నియోజకవర్గ అభివృద్ధికి మలుపు



**వింజమూరు,జులై9,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపుగా నిలవనుందని తెలుగుదేశంపార్టీ మండల ఉపాధ్యక్షుడు గురజాల వాసునాయుడు పేర్కొన్నారు. మంగళవారం బిసికాలనీ మహిళలతో కలసి బంగ్లాసెంటర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాకర్ల సురేష్ ఎన్నికలకు ముందు రెండు సంవత్సరాల నుండి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలతోపాటు సేవా కార్యక్రమాలతోపాటు ఎంతోమంది అభాగ్యులకు ఆర్థికసాయమందించారు. ఎంతోమంది మహిళలకు ఉచిత బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులను అనుభవజ్ఞులైనవారిచే శిక్షణ ఇప్పించి ఎంతోమందికి ఉపాధి చూపారన్నారు. అలాంటి నేత గెలుపొందాలని ఎన్నికలకు ముందు బిసికాలనీ మహిళలు ఆంజనేయస్వామికి మొక్కుకున్నారని అందులో భాగంగా మొక్కులు చెల్లించుకున్నారన్నారు. చల్లా భాగ్యలక్ష్మి, తిమ్మన ఆదెమ్మ, నీలం రామాంజనేయమ్మ , మహిళలు పాల్గొన్నారు.










## "గ్రామ ప్రజల సమస్యలు తీర్చే దిశగా" ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**కొడవలూరు జూలై 9 ప్రభాతవార్త:** విజయోత్సవ సభలు కన్నా, ప్రజల సమస్యలు తీర్చడమే మిన్న అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపాం కొడవలూరు మండలం, యల్లాయపాలెంగ్రామ పరిధిలోని బిట్-1 సచివాలయాని మంగళవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అమె ముందుగా సంచివాలయం సిబ్బందితో గ్రామ సమస్యలపై వచ్చిన అర్జీలు పనితీరు ఎంత వరకు వచ్చిందని సంబంధిత రికార్డులను పరిశీలించారు. తదుపరి గ్రామంలోని పలు సమస్యల పై గ్రామస్తుల చేసిన ఫీర్యాదులపై సచివాలయం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఆ సమస్యలను త్వరితిగతిగా పూర్తి చేయాలని అదేశించారు. స్థానిక నాయకులు, కర్యకర్తలు అమెను శాలువాలతో సన్మానించి, పూలబోకేలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఇచ్చిన స్వతహాగా ఇచ్చిన పలు సమస్యలపై అర్జీలు తీసుకొని వాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని వారి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారి మీడియాతో మాట్లాడుతూ గ్రామ నాయకులు విజయోత్సవ సభకు రమ్మనగా, విజయోత్సవ సభ కన్నా ప్రజల సమస్యలు తెలుసుకుందామని సచివాలయం విచ్చేసి గ్రామ సమస్యలు తెలుసుకోవడం ముఖ్యం అని అన్నారు. అంతేకాక గ్రామ ప్రజలు సమస్యలు తీర్చేందుకు మాత్రమే సచివాలయాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలు తీర్చే దిశగా అదికారులు, సచివాలయం సిబ్బంది మరియు నాయకులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రద్యున్నకుమార్, గ్రామ కార్యదర్శి, విఆర్వో మరియు మండల నాయకులు: కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, యల్లాయపాలెం ఎంపీటీసి గరికపాటి రాజేంద్ర, కేతు వెంకటరమణారెడ్డి, చెక్కా మధన్, కోడూరు చంద్రశేఖర్‌రెడ్డి, కోడూరు సుధాకర్‌రెడ్డి, కరకటి మల్లికార్జున్, చెముకుల వెంకయ్య, జోన్నా శివకుమార్, నావం ప్రసాద్ తదితర నాయకులు, కర్యకర్తలు, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## ఏరువుల దుకాణాలపై విజిలెన్స్ తనీఖీలు



చేజర్ల జులై 9 ప్రభాతవార్త మండలంలోని ఆదూరుపల్లిలో ఉన్న ఎరువులు ,పురుగు మందుల దుకాణాలపై మంగళవారం వ్యవసాయాధికారులు,విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఎరువుల దుకాణంలో పలు రికార్డులు పరిశీలించి నాణ్యమైన ఎరువులు రైతులకు అందజేస్తున్నారా లేదా అని అదికారులు తనీఖీలు నిర్వహించారు. అలాగే కల్తిఎరువులు రైతులకు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈదాడులలో ఒంగోలు ఏడిఎ ఏ.వి రమణ, పొదలకూరు ఏడిఎ నరసోజిరావు, విజిలెన్స్ సి.ఐ సుధాకర్‌రెడ్డి, చేజర్ల వ్యవసాయశాఖ అధికారి శశిదర్,అధికారులు పాల్గోన్నారు.

## విద్యుత్ బిల్లులు ఏపిఎస్‌పిడిఎస్‌ఎల్ యాప్ ద్వారానే చెల్లించాలి

### ట్రాన్స్‌కో ఏడి శ్రీనివాసులు



**బుచ్చి జులై 9 ప్రభాతవార్త :** ఇకపై విద్యుత్ బిల్లులు ఏపిఎస్పిడిసిఎల్ యాప్ ద్వారానే చెల్లించాలని ఏడి శ్రీనివాసులు తెలిపారు.గూగుల్‌పే,ఫోన్‌పే, పేటిఎం యాప్‌ల ద్వారా చెల్లించేందుకు అవకాశం ఉండదని చెప్పారు .యాప్ ద్వారానే కాకుండా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి కట్టవచ్చునని తెలిపారు. ఏపిఎస్పిడిసిఎల్ యాప్ ను ప్రతి ఒక్కరు సెల్‌ఫోన్‌లో డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వారాహి అమ్మవారికి కుంకుమార్చన



**వింజమూరు,జులై9,ప్రభాతవార్త :** వింజమూరులోని ప్రసన్నానగర్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో వేంచేసియున్న వారాహి అమ్మవారికి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు సతీష్‌కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు జరిపించారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తల్లిబిడ్డల సంరక్షణే మా బాధ్యత



**కావలి రూరల్, జులై 9 ప్రభాతవార్త** గర్భవతులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకొని రక్తహీనత లేకుండా చూసుకోవాలని, పౌష్టికాహారం తీసుకొని డాక్టర్ల సలహాలు పాటించాలని కావలి వెంగళరావు నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ రమ్య తెలిపారు. డాక్టర్ రామ్‌సెంటర్, జవహర్ భారతి విశ్వోదయ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెంగళరావునగర్ పిహెచ్‌సిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ రమ్య మాట్లాడుతూ తల్లిబిడ్డల సంరక్షణే మా బాధ్యత అని తెలిపారు. డాక్టర్ రామ్‌సెంటర్ బాధ్యులు ఐరన్ పాలిక్ సిరప్‌లు, కాల్షియం, విటమిన్స్ మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, ప్రసాద్, సూపర్‌వైజర్ సుగుణమ్మ, సబ్ యూనిట్ ఆఫీసర్ కె.వెంకట్‌రెడ్డి,ఏఎన్‌యంలు,ఆశా వర్కర్లు,గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.

## సిఎం, డిప్యూటిసిఎంల చిత్రపటాల బహుకరణ



**సీతారామపురం జులై 9 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సీతారామపురం ఎంపిడిఒ కార్యాలయం మరియు తహసిల్దారు కార్యాలయంకి ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి మరియు ఉదయగిరి నియోజకర్గం ఎమ్మెల్యే పోటోలను జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి అల్లూరు రవీంద్ర ,మండల అద్యక్షులు పాలిశెట్టి శ్రీనివాసులు ఆదర్యంలో చిత్రపటాలను బహుకరించారు. అనంతరం రవీంద్రమాట్లాడుతు అఖండ మెజార్టీతో ఎన్‌డిఎ కూటమి ఆద్వర్యంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా ఎంపిడిఒ మరియు తహసిల్దారు కార్యాలయాలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎమ్మె ల్యే కాకర్ల సురేష్ చిత్రపటాలను బహుకరించడం జరిగిందని అన్నారు.వైసిపి ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో చేయలేని పనులు కూడా ఎన్‌డిఎ ప్రభుత్వం హయాంలో జరిగిందని ముఖ్యంగా మెగా డిఎస్‌సి ఫైల్‌పైన మొద టి సంతకం చేశారని , పెన్షన్‌దారులకు పెన్షన్ పెంచారని, ఆయన కొనియాడారు.ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అణుగుణంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కప్పా.ప్రభాకర్‌రాజు,మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతి, ఎడమ ప్రవీణ్,సర్పంచ్ తోకల రామచంద్రయ్య,రఘు, శ్రీనివాసులు,రవి, వెంకటేశ్వర్లు, సరితా, పాల్గోన్నారు.

# విద్యుత్ బిల్లుల చెల్లింపులో వినియోగదారులకు ఇక్కట్లు !

## స్పందించని విద్యుత్ అధికారులు



**కావలి, జులై 9 ప్రభాతవార్త :** కరెంటు బిల్లులు చెల్లించాలంటే వినియోగదారులు గంటల తరబడి క్యూలో నిలబడి అవస్థలు పడాల్సిందే. కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని విద్యుత్ డిఇ కార్యాలయంలో బిల్లుల చెల్లింపు కౌంటర్‌ని ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లు నిర్వహిస్తున్న ఈ కేంద్రంలో ప్రస్తుతం ఒకే కౌంటర్‌లో బిల్లులు చెల్లించాల్సి వుండటంతో వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కావలి మున్సిపాల్టీ పరిధిలో కరెంటు బిల్లలు చెల్లించేందుకు పట్టణానికి సుదూరంలో వున్న విద్యుత్ డిఇ కార్యాలయ ఆవరణలో కౌంటర్‌ని ఏర్పాటు చేశారు. వినియోగదారులు ఎండలో బారులుగా నిలబడి గంటల నిలబడి నిరీక్షించి విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన దుస్థితి దాపురిస్తోంది. గతంలో కావలి పట్టణ నడిబొడ్డున జిల్లా పరిషత్ పాఠశాల వెనుక వున్న విద్యుత్ కేంద్రంలో కరెంటు బిల్లులు చెల్లించేందుకు ప్రజల విజ్ఞప్తి మేరకు అక్కడ కౌంటర్‌ని ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్ ఇవతల వినియోగదారులకు ఇక్కడ కేంద్రంలో బిల్లులు చెల్లించేందుకు వెసులుబాటు వుండేది. రైల్వే స్టేషన్ అవతల వారికి విద్యుత్ డిఇ కార్యాలయం అందుబాటులో వుండేది. అయితే ఇప్పుడు హైస్కూలు సమీపంలో వున్న కౌంటర్‌ని తీసివేశారు. పట్టణ ప్రజలందరూ వెంగళరావునగర్‌లోని డిఇ కార్యాలయ ఆవరణలో వున్న కౌంటర్‌లో కరెంట్ బిల్లులు చెల్లించాల్సి వుంది. వినియోగదారుల సౌలభ్యం కోసం ఈ కార్యాలయంలో రెండు కౌంటర్లలో విద్యుత్ బిల్లులు కట్టించుకోవడం జరిగేది. గత కొంతకాలం నుంచి సిబ్బంది లేరంటూ ఒకే కౌంటర్‌ని ఏర్పాటు చేయడంతో వినియోగదారులు తల్లడిల్లిపోతున్నారు. రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నా విద్యుత్ అధికారులు స్పందించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి విద్యుత్ బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కావలి ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# పారిశుద్ధ్యం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి - ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ



**అనుమసముద్రంపేట,జులై9,ప్రభాతవార్త :** ఏఎస్‌పేటలో పారిశుధ్య పనులు అసంపూర్తి సైడ్ కాలువల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ తిరుమలకుమార్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం ఏఎస్‌పేట దర్గాను దర్శించుకున్నారు. అనంతరం అక్కడ పారిశుధ్యం, తాగునీటి పరిస్థితులపై వక్ఫ్‌బోర్డ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో రొట్టెల పండుగ జరుగుతున్నందున ఏఎస్‌పేట దర్గా సందర్శనకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నట్లు తెలిపారు. భారీగా వచ్చే భక్తులకు అవసరమైన తాగునీటి ఏర్పాట్లు పారిశుధ్యం చేపట్టాలన్నారు. దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగరాదన్నారు. దర్గా చుట్టుప్రక్కల పారిశుధ్యం మెరుగుపరచాలన్నారు. అనంతరం గ్రామంలో సైడ్ కాలువలు, పైప్‌లైన్ల పనులను పరిశీలించి పలుసూచనలు చేశారు. మరో నాలుగు ఐదురోజుల్లో అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. రోడ్లపై ఎక్కడా మురుగునీరు ప్రనవహించకుండా చర్యలను చేపట్టాలన్నారు. నెల్లూరులో జరిగే రొట్టెల పండుగకు అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తులు కసుమూరు, ఏఎస్‌పేట దర్గాలకు సందర్శనలకు వస్తారని, అందుకోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఈరెండు ప్రాంతాలు పరిస్థితులను పరిశీలించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ఏఎస్‌పేటలో పూర్తిస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ట్యాంకులు శుభ్రం చేయించాలని డిఇఇ, ఎఇలు పంచాయతీ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షేక్ జిలానీబాషా , డిఇఇ వెంకటేశ్వర్లు, దర్గా ఇఒ మహ్మద్‌హుసేన్, ఎఇలు మౌనిక, కోటి తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాలకు అడ్డంకులు ఈ భారీ ఫ్లెక్సీలు !

### తల్లడిల్లుతున్న అభిమానులు



**కావలి, జులై 9 ప్రభాతవార్త :** వివిధ రంగాలలో ప్రజలకు సేవ చేసిన నేతల్ని నిత్యం స్మరించుకుంటూ విగ్రహాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ విగ్రహాలకు జయంతులు, వర్ధంతులు నిర్వహిస్తూ నివాళులర్పించడం, వారి సేవల్ని మననం చేసుకోవడం ఆనవాయితి. అయితే కావలి పట్టణ ట్రంకురోడ్డులో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాల్ని కనపడనీయకుండా ఫ్లెక్సీలు అడ్డంపెట్టి అవమానానికి గురి చేస్తున్నారు. ఆ నేతలకు సంబంధించిన అభిమానులు, ప్రజలు ఏమిటీ ఈ ఖర్మ అంటూ వాపోతున్నారు. విగ్రహాలకు అడ్డంకడుతున్న ఫ్లెక్సీలను తొలగించడంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మీనమేషాలు లెక్కపెడుతున్నారు. విగ్రహాలకు అడ్డంకులుగా మారిన ఫ్లెక్సీల్ని చూసిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) మనసు చలించింది. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాలలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ విగ్రహాలకు ఫ్లెక్సీలు అడ్డంకట్టవద్దని తెలిపారు. తెలిసి తెలియక తన అభిమానులు నా ఫ్లెక్సీలు కట్టినా తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే స్పందనను అందరు హర్షించారు. అయితే ఫ్లెక్సీలు తొలగించడంలో మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే విగ్రహాలకు అడ్డం కట్టిన ఫ్లెక్సీలను తొలగించి ఆ నేతల గొప్పతనాన్ని చాటిచెప్పాలని కావలి ప్రజలు కోరుతున్నారు.

## నగదు దుర్వినియోగం పై పొదుపు మహిళల ఫిర్యాదు

నెల్లూరు క్రైం, జులై 9, ప్రభాతవార్త టిఎల్‌ఎఫ్ 1, టిఎల్‌ఎఫ్ 5 అధ్యక్షరాళ్లు హరిత, భార్గవిల పై పొదుపు మహిళలు వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళా మార్ట్ పేరుతో రూ. 15.90 లక్షలను పొదుపు గ్రూపు సభ్యుల నుంచి ముక్కు పిండి వసూలు చేసి, వాటిని దుర్వినియోగం చేశారని, పొదుపు గ్రూపు సభ్యులకు కనీస మార్ట్ ప్రారంభానికి పిలిపించుకొని రూ. 3 లక్షల రూపాయిలను అనవసరంగా దుర్వినియోగం చేశారని, తమ నగదును తమకు తిరిగి ఇప్పించాలని కోరుతూ పొదుపు మహిళలు ఐదవ నగర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## నదిలో దూకి యువకుడు ఆత్మహత్య

నెల్లూరు క్రైం, జులై 9, ప్రభాతవార్త స్థానిక పెన్నా బ్యారేజీ సమీపంలో నదిలో మునిగి ఒక వ్యక్తి మృతి చెందాడు. యువకుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి సంతపేట పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు. మృతుడు బుచ్చిరెడ్డిపాలెం మండలం దామరమడుగు గ్రామానికి చెందిన సింగిరి శ్రీనివాసులు (24)గా పోలీసులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## నేడు వైసిపి ఆత్మీయ సమావేశం

**ఆత్మకూరు,జులై9,ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం బుధవారం ఉదయం 10.30గంటలకు ఆత్మకూరులోని శ్రీధర్‌గార్డెన్స్‌లో జరుగుతుందని మేకపాటి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఆనం అరుణమ్మ, బీదా మస్తాన్‌రావ్, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మానుగుంట మహీధర్‌రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, మహ్మద్ ఖలీల్ అహ్మద్, మేరిగ మురళీధర్, తూమాటి మాధవరావ్, బల్లి కళ్యాణ్‌చక్రవర్తి , బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిలు పాల్గొంటారన్నారు. కావున ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, మున్సిపాల్టీ పరిధిలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల కన్వీనర్లు, జెసిఎస్ కన్వీనర్లు, సొసైటీ మాజీ చైర్మెన్లు, ఎంపిపిలు, జడ్పీటిసి సభ్యులు, మున్సిపల్ వైస్‌చైర్మెన్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల , పట్టణ అనుబంధ విభాగాల కార్యవర్గ సభ్యులు, సోషల్ మీడియా సోదరులు , ముఖ్యనాయకులు తప్పక హాజరు కావాలని వారు కోరారు.